TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 240 | మంగళవారం 06-05-2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5



# ఎవరిమీద మీ సమరం?..

## ఉద్యోగ సంఘాలపై సీఎం రేవంత్ ఆగ్రహం

- » "సమరం ఎవరిమీద?" అని ఉద్యోగ సంఘాలను ప్రశ్నించారు.
- » ఉద్యోగులు ప్రభుత్వ కుటుంబ సభ్యులులా ఉంటారని వ్యాఖ్య.
- » ప్రజలే ప్రభుత్వానికి జీతాలు ఇస్తారని చెప్పారు.
- » సమస్యలు ఉంటే చర్చకు రావాలని, సమయస్ఫూర్తి అవసరమని సూచన.
- » రాజకీయ పార్టీల చేతుల్లో ఉద్యోగ సంఘాలు పావులుగా మారవద్దని హెచ్చరిక.
- » రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్న నేపథ్యంలో సహకారం అవసరమని సూచన.
- » అప్పులు కాకుండా, "స్వీయ నియంత్రణే పరిష్కారం" అన్నారు.
- » ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రల్లో భాగం కాకూడదని కోరారు.

» గత పాలకులు వదిలిన రుణభారాన్ని ప్రస్తావిస్తూ వివరాలు ఇచ్చారు:

- » రూ. 8,500 కోట్లు రిటైర్మెంట్ బకాయిలు
- » విద్యుత్ శాఖకు, సింగరేణికి బకాయిలు
- » ప్రాజెక్టుల కాంట్రాక్టర్ల బకాయిలు
- » 11% వడ్డీతో అప్పులు
- » 16 నెలల్లో రూ. 30,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు వెల్లడించారు.
- » చివరగా, "తెలంగాణను మళ్లీ కోతుల ని గుంపుకు అప్పగించొద్దు" అంటూ విజ్ఞప్తి చేశారు.



హైదరాబాద్:
ఉద్యోగ సంఘాలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమరం అంటున్నారు.. ఎవరిమీద?. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు. ఉద్యోగులంతా మా కుటుంబ సభ్యులే. మీకు జీతాలు ఇస్తున్న ప్రజలే మాకు ఉద్యోగాలిస్తున్నారు. మీరు ప్రకటించిన సమరం 97 శాతం ప్రజల మీదనా. సమరం కాదు.. సమయ స్ఫూర్తి కావాలి. ఏవైనా సమస్యలు ఉంటే చర్చకు రండి.. చర్చిందాం. రాజకీయ నాయకుల్లో ఉద్యోగులు పావుగా మారొద్దు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన బాధ్యత ప్రభుత్వ సంఘాలకు లేదా? అని ప్రశ్నించారు.కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. బాధ్యతగా వ్యవహరించాల్సిన మీరు బాధ్యత మరిచి వ్యవహరిస్తే తెలంగాణ సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు.. కానీ ఎక్కడా అప్పు పుట్టడం లేదు.స్వీయ నియంత్రణనే దీనికి పరిష్కారం.ఉద్యోగ సంఘాల నాయకుల్లారా.. రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబ పరువును బజారున పడేయొద్దు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచాలనే రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది.. నన్ను కోసినా.. వచ్చిన ఆదాయానికి మించి నేను ఏం చేయలేను. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం.మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా.. తెలంగాణను మళ్లీ కోతుల గుంపుకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళదాం. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా? ఎందుకు మీ సమరం.. గతంలో లేని విధంగా మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?.ప్రతీ నెలా ఏడు వేల కోట్లు ప్రతీ నెలా కట్టాల్సిన పరిస్థితి ప్రభుత్వానిది. గత పాలకులు 8500 కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు పెట్టి వెళ్లారు. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి.. అవన్నీ వాళ్లు చెల్లించకుండా పెండింగ్ పెట్టి వెళ్లిన బకాయిలే. కేవలం పదహారు నెలల్లో మేం 30 వేల కోట్ల నగదు రైతుల ఖాతాలకు బదిలీ చేశాం.ఉచిత విద్యుత్ అని చెప్పి విద్యుత్ శాఖకు బకాయిలు పెట్టి వెళ్లారు.

మిగతాద్ది 2 లో




## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరు రోడ్డు కనెక్టివిటీ

- ◆ హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయి
- ◆ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

కుమ్రంభీమ్ ఆసిఫాబాద్,మే5
కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని, హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు.తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు...కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు- కేటాయించిందని తెలిపారు.

## పెరుగుతున్న ఎండలతో జనం బెంబేలు

హైదరాబాద్,మే5:
తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగుతోంది. అప్పుడప్పుడు వానలు పడినా ఎండలు మాత్రం తగ్గేదేలే అన్నట్లు దంచికొడుతున్నాయి.




## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా




- » రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రభివృద్ధి సాధ్యం
- » రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
- » నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- » ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- » కాగజ్‌నరగ్ వేదికగా కేంద్రమంత్రినితిన్ గడ్కరీ

కుమ్రంభీమ్ ఆసిఫాబాద్,మే5
తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.

## ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

- ● కేంద్ర,రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి
- ● రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడగించాలి
- ● కాగజ్ నగర్ సభలో కేంద్రమంత్రి బండి సంజయ్



కుమ్రంభీమ్ ఆసిఫాబాద్,మే5
:ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని... అభివృద్ధి విషయంలో కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రాలఅభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ నమ్ముతారని అన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి అభివృద్ధిలో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం 5,100 కి.మీ.కు చేరుకుందని ఆయన అన్నారు.

మిగతాద్ది 2 లో




## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

- » ఉద్యోగాల నియమకాలు..కొత్త బస్సుల కొనుగోళ్ల చేశాం
- » అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం
- » ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు
- » ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన

హైదరాబాద్,మే5:
కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు



- » ఇవన్నీ ప్రభుత్వ హత్యగానే గుర్తించాలి
- » ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు
- » అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి
- » అందాలపోటీపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి
- » బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

సిద్దిపేట,మే5
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటుని విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు.

2 లో

## యూరియా అధికంగా వాడి.. పోషించే భూతల్లిని నాశనం చేయొద్దు: మంత్రి తుమ్మల



హైదరాబాద్:
వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వికారాబాద్ జిల్లా ధరూర్‌లో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలన్నారు. పురుగు మందులు, యూరియా వాడకం బాగా తగ్గించాలని సూచించారు. యూరియా అధికంగా వాడి.. మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని పేర్కొన్నారు.

# ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి

మంత్రి కోమటిరెడ్డి బోళ మంత్రి..మనసులో ఏమి ఉంచుకోడు.. ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహారాష్ట్ర బార్డర్ లో నేషనల్ హైవేకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్. రూ. 3526 కోట్లతో 95 కిలోమీటర్ల మేర ఫోర్ లైన్స్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ అనగానే వెనుబడిన అనే అపోహ ఉండేది కానీ.. ఆదిలాబాద్ లో రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. అయితే ఆదిలాబాద్‌ను వెనకబడేశారని అన్నారు. గత పాలకులకు ఈ జిల్లాను పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ రాకముందు 2500కి.మీ రహదారులు హైవే ఉండేది. బీజేపీ అధికారంలోకి వచ్చాక 5100 కి.మీ నేషనల్ హైవేలు నిర్మించాం. దేశంలోని జాతీయరహాదారుల కోసం లక్షా 20 వేల కోట్లు-కేటాయించాం. తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్లు కేటాయించింది. రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి. అన్ని రాష్ట్రాలు
అభివృద్ధి చెందితేనే దేశం విశ్వ గురువు అవుతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసేందుకు కేంద్రం సిద్ధం. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే రహదారులు సరిగా లేవు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా నిర్మించేందుకు కేంద్రం రెడీగా ఉంది. రాజీవ్ రహదారి నిర్మించిన కాంట్రాక్టర్ సమస్యను పరిష్కరించాలి. రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడించాలని కోమటిరెడ్డిని కోరారు.
నితిన్ గడ్కరీ ఎవరు ఏది అడిగినా ఇస్తారని బండి సంజయ్ అన్నారు.

# తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు- చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపుర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు- తెలిపారు. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించు కోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సీటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు- ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం. తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యునికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్ఎస్ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు- కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరు రోడ్డు కనెక్టివిటీ

మొదటిపేజీ తరువాయి

రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్కరీతో కలసి ఆయన కాగజ్‌నగర్ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాటల్‌ఆడుతూ.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీ-ని పెంచడం మోదీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం భారీగా తగ్గాయి. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం అంకితభావంతో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 7 -టె-క్స్-టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కింది. రూ.6,330 కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించుకున్నాం. ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేశాం. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని మోదీ ప్రభుత్వం అందజేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

# ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానేప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించడానికి తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం తమ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..సమస్యలు పరిష్కారమవుతున్నాయని చెప్పారు. సమ్మె చేయొద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని.. ఒక్కరినైనా ఇబ్బంది పెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 ప్రకారం పే స్కేల్ 21 శాతం ఇచ్చామని..సంవత్సరానికి రూ.412 కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని చెప్పారు. పీఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.1039 కోట్లు చెల్లించామని వెల్లడించారు. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి-2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు- చెల్లించామని అన్నారు. 1500 మందిని కారుణ్య నియామకాల కింద విధుల్లోకి తీసుకున్నామని వివరించారు. తమ ప్రభుత్వం టీజీఎస్ ఆర్టీసీలో 3038 మంది ఉద్యోగులను నియమించనుందని చెప్పారు. కొత్త బస్సులు కొనుగోలు చేశామని, తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీగా మార్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసి కార్మికులు సమ్మెకు పిలుపునివ్వడంతో స్పందించిన మంత్రి పొన్నం.. సమ్మె చేయొద్దని, చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఆర్టీసి సమస్యలను ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. సమస్యలు వినడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఆర్టీసి పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు.

కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన పక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తోంది.

# పెరుగుతున్న ఎండలతో జనం బెంబేలు

మొదటిపేజీ తరువాయి

రానున్న రోజుల్లో మరింతగా విజృంభిచనున్నట్లు- వాతావరణ శాఖ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా.. మే 15 తర్వాత ఎండల తీవ్రత మరింత పెరగనుందని తెలిపింది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. రానున్న రోజుల్లో ఎండలకు తోడుగా 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
కూడా వీచే అవకాశం ఉందని పేర్కొంది. 12 జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని తెలిపింది. ఇక, ఈశాన్య తెలంగాణలో మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# ఎవరిమీద మీ సమరం?..

మొదటిపేజీ తరువాయి

విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు కొనుగోలు చేసి సింగరేణికిబకాయి పెట్టి వెళ్లారు. ప్రాజెక్టులు కట్టామని చెప్పి .. కాంట్రాక్టర్లకు బకాయిలు పెట్టారు. 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చారు.. ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా?. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం.ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన ఉద్యోగ సంఘాల నాయకులు సమరం అని అంటున్నారు. ఎవరిపై సమరం.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాల నాయకులపై లేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

# యూరియా అధికంగా వాడి.. పోషించే భూతల్లిని నాశనం చేయొద్దు: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

"ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయి" అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా రైతులను పరామ ర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతన్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు.సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలుచేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 15న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి చెందాడని, ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం చెందిందని, ఏప్రిల్ 22న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో బిర్రు వెంకన్న ప్రాణాలు కోల్పోయాడని, ఏప్రిల్ 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ చింతకింది హనుమయ్య కుప్పకూలాడని తెలిపారు. ధాన్యపు రాశులే సాక్ష్యంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు అని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమని హరీశ్‌రావు అన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులు ప్రాణులు కోల్పోతుంటే ఏం ముఖం పెట్టుకొని వేడుకలు చేస్తున్నారని ప్రశ్నించారు.

ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని హరీశ్‌రావు అన్నారు. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినందుకు, ఇంకెందుకో తెలియదు గానీ ప్రకృతి పగ పట్టినట్టుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని.. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల పక్రియ ప్రహసనంగా మారిందని అన్నారు. ధాన్యం అమ్మిన డబ్బులు 10 రోజులు దాటుతున్నా రైతులకు చెల్లించడం లేదని తెలిపారు. ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన మాటలు ఉత్త మాటలే అయ్యాయని అన్నారు. 70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటి వరకు 24.43 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని అన్నారు. దీని విలువ రూ. 5664 కోట్లుత అని.. చెల్లించింది మాత్రం రూ. 3163 కోట్లు అని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వాహకుల అలసత్వం.. ఫలితంగా అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి వారాల కొద్దీ వేచి చూసినా కాంటాలు కావడం లేదని హరీశ్‌రావు తెలిపారు. టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోవడంతో, అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నాయని అన్నారు. వివిధ కారణాలు చెప్పి 5 కిలోల దాకా తరుగు తీస్తుండటం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నదని చెప్పారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ, తడిచిన ధాన్యం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం, పది రోజుల నుంచి కొనుగోలు పక్రియ జరగడం లేదని విమర్శించారు. మార్కెట్లో వంద లారీలు ధాన్యం తడిసిపోయి ఉన్నాయని, వడ్ల కుప్పల మీదనే రైతులు ప్రాణాలు వదులుతున్నారని హరీష్ రావు అన్నారు. ఇప్పటికే ఐదుగురు రైతులు ధాన్యపు కుప్పల మీదనే ప్రాణాలు వదిలారన్నారు. ఇవి సాధారణ మరణాలు కావని, ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ ఈ ప్రభుత్వానికి రైతుల మీద లేదని విమర్శించారు. అందాల పోటీలు అన్నం పెడతాయా అని ప్రశ్నించారు. దేశంలో అత్యధిక పంట పండిందని గొప్పలు చెప్పడం కాదని.. రైతుల బాధలు పట్టించుకోవాలని హరీష్ రావు ప్రభుత్వాన్ని కోరారు. పండిన పంటను కొనక రైతులను తిప్పలు పెడుతున్నారని.. అయితే డిల్లీకి.. లేకుంటే అందాల పోటీల రివ్యూలు... అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ.. రైతుల మీద లేకుండా పోయిందన్నారు. అకాల ఈదురు గాలులు, వర్షాలకు మామిడి కాయ లేకుండా మొత్తం రాలి పోయిందని అన్నారు. పత్తి రైతుల్ని కూడా ప్రభుత్వం ముంచిందని, పత్తి రైతులకు 20 శాతం మాత్రమే ఏంఎస్‌పికి తీసుకున్నారని.. మిగతా 80 శాతం బ్రోకర్లు, ప్రైవేటు మిల్లర్ల పాలు చేశారని విమర్శించారు. దాదాపు మూడు వేల కోట్ల నష్టం రైతులకు జరిగిందన్నారు.పత్తి రైతులకు జరిగిన అన్యాయంపై సీబీఐ చేత విచారణ జరపాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. 48 గంటల్లో వడ్ల పైసలు ఇస్తున్నామని చెబుతున్న మంత్రి నిరూపిస్తారా అని సవాల్ చేశారు. పది రోజులలోపు పైసలు రాడమే లేదన్నారు. బోనస్ అని గొప్పగా చెప్పి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రైతు బంధు, రైతు బీమా ఆగిపోయిందని.. తక్షణమే రైతు బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేవుడు, చర్చి, దర్గా మీద సీఎంకు నమ్మకం ఉంటే రుణ మాఫీ డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ ప్రభుత్వానికి పరిపాలన సరిగా చేయడంలేదని, పాలన గాలిలో దీపంలా మారిందన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20 వేల ఇన్పుట్ సబ్సిడీ అందించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు.. నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు.. నీళ్లు ఇవ్వలేదు.. పండిన పంటను కూడా కొనడం లేదు అని విమర్శించారు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు- చేయాలని సూచించారు. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. మరికొన్ని చోట్ల దొంగల బెడద కూడా రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నదని హరీశ్‌రావు అన్నారు. ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపలా కాస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పత్తి రైతులకు ప్రభుత్వం మోసం చేసింది అన్నారు. ఈఈఒ అధికారులతో కలిసి పత్తి రైతులను ముంచి 3500 కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించిన తర్వాత విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా పాలకుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదని మండిపడ్డారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 05 :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సోమవారం నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం చాకిర్యాల్, కొడిచెర్ల గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెండోరా మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధిం చిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చని అన్నారు.రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మెండోరా మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలోని 8 రెవెన్యూ గ్రామాలలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహశీల్దార్ సంతోష్ రెడ్డి, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణికి 117 ఫిర్యాదులు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 05 :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 117 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లతో పాటు జడ్పీ సీఈవో సాయాగౌడ్, నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎం.జె.పి పాఠశాలలో రూ.85 లక్షలతో డైనింగ్ హాల్ నిర్మాణం



చిలమత్తూరు మండలంలోని టేకులోడు ఎం.జె.పి గురుకుల పాఠశాలలో రూ.85 లక్షల సి.ఎస్.ఆర్ నిధులతో నిర్మించనున్న డైనింగ్ హాల్‌కు భూమిపూజ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, వసుంధర దేవి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగానే సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఆర్డిటి సంస్థ సహకారంతో జరుగుతున్న ఈ ప్రాజెక్టు గ్రామ విద్యార్థులకు మేలు కలిగించనుందని వారు తెలిపారు.

## నన్ను మీ గుండెల్లో పెట్టుకున్నారు:బాలకృష్ణ



హిందూపురం నియోజకవర్గం యం.ఎల్.ఏ హ్యాట్రిక్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ నటుడు అయినంత మాత్రానా యం.ఎల్.ఏ అవ్వాలని లేదని పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ అన్నారు.హిందూపురంలో జరిగిన పౌర సన్మాన సభలో ఆయన మాట్లాడారు.ఎంతో మంది రాజకీయాల్లోకి వచ్చి ఇవాల అడ్రస్ లేకుండా పోయారు.హిందూపురం అభివృద్ధి చేస్తున్నాం కాబట్టే ప్రజలు నన్ను వరుసగా గెలిపిస్తున్నారు.నాన్న తరువాత ,అన్న హరికృష్ణ ,ఆ తర్వాత నన్ను మీలో ఒక్కరిగా మీ గుండెల్లో పెట్టుకునందుకు ధన్యవాదాలు అని భాగోద్వేగంగా

## గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు





**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మే 05 :** జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భం గా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి

**- పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ**




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 05 :** స్త్రీల ఆత్మగౌరవన్ని భంగపరిచే అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీవోడబ్ల్యూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెకరెట్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చి తెలంగాణ రాష్ట్రానికి అనవసరమైనటువంటి అందాల పోటీలకు ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు. అందంగా ఉంటే ఆత్మవిశ్వాసం గుర్తింపు వస్తాయని అదే వ్యక్తిత్వమని అందాల పోటీల్లో ప్రచారం చేయడం స్త్రీ జాతికి అవమానకరమన్నారు. కార్పొరేటు వ్యాపారం కొరకు స్త్రీని అంగట్లో సరుకుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం నీచమైన పని అన్నారు. మహిళలలను మరింత లైంగిక హింసకు గురి చేయడానికే తప్ప ఇంకోటి కాదన్నారు. తెలంగాణలో, దేశంలో మహిళలు ఎన్నడూ కూడా అందాల పోటీలు కోరలేదని వారి అభివృద్ధి కోసం ఉపాధి కల్పన కోసం మాత్రమే ఓట్లు వేయడం జరిగిందన్నారు. కానీ అధికారం వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం,బిజెపి ప్రభుత్వం ఉపాధి కల్పించకుండా ప్రభుత్వ విద్య ఆసుపత్రులను కల్పించకుండా కల్లబొల్లి మాటలతో కాలం వెళ్ళదిస్తున్నారన్నారు. బికినీ డ్రెస్సులు వేసుకొని తెలంగాణలో అందాల పోటీలు జరుగుతుంటే, ఏ రాజకీయ పార్టీ కూడా వ్యతిరేకించకుండా పెట్టుబడిదారులతో కలిసి ప్రజలను దోపిడీకి గురిచేస్తున్నారని అన్నారు. ప్రగతిశీల ఆలోచనలతో తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయుటకై కలిసికట్టుగా తెలంగాణ ప్రజానీకం ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ నగర అధ్యక్ష ,కార్యదర్శులు నీలం లక్ష్మి, జి.సంజన, పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ , ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కారల్ మార్క్స్ తదితరులు పాల్గొన్నారు.

# సంవిధాన్ బచావో ర్యాలీ

**- కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు**



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) మే 05 :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన, మల్కాజిగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు ఆధ్వర్యంలో ఏఐసిసి సెక్రెటరీ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జ్ విష్ణునాథ్ ముఖ్య అతిధిగా నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశం మరియు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆల్వాల్ పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహం నుండి వి.బి.ఆర్ వరకు నిర్వహించిన సంవిధాన్ బచావో ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్లు బండ్రు శోభారాణి ,ఉజ్మాశాకిర్ ,పారిజాత నరసింహ రెడ్డి ,దుర్గం భాస్కర్ , మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి ,కూన శ్రీశైలం గౌడ్ ,ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి , కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేశ్ మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు ముఖ్య నాయకులు, కార్యకథలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన గౌతమ్





**మెట్ పల్లి (మన వెలుగు) మే 05 :** పట్టణంలోని శ్రీ శ్రీనివాస మల్టి స్పెషలిటి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాధభాయ్ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఉండగా మెట్పల్లి పట్టణంలోని బార్ అసోసియేషన్ లో విధులు నిర్వహిస్తున్న కర్నాల గౌతమ్ విషయం తెలుసుకొని మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్ళి స్వచ్ఛందంగా రక్తం ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో 16వ సారి రక్తదానం చేసిన గౌతమ్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, వేణుగోపాల్ అడ్వాకేట్, బార్ అసోసియేషన్ సభ్యులు, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## సాఫీగా కొనసాగుతున్న వడ్ల కొనుగోలు కేంద్రాలు

**నారాయణపేట ప్రతినిధి (మన వెలుగు) మే 05 :**



నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు సాపిగా కోన సాగుతున్నాయి. కోస్గి మండలం లొ ఓకే వడ్ల సెంటర్ కాకుండా ఐకేపీ, పి ఏ సీ స్ మరియు కొన్ని రైతు సంఘాల ద్వారా కూడ వడ్లు కొనుగోలు చేయడం తో అక్కడక్కడ కొన్ని ఇబ్బందులు ఎదురైనా వడ్ల కొనుగోలు పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, మరియు కొనుగోలు జరిగిన వెంబడే తమకు కేటాయించిన సెంటర్లలో రైతులు తమ యొక్క పంట కు సంబందించిన వివరాలు నమోదు చేసుకున్న వారికి మూడు నుండి నాలుగైదు రోజులలో డబ్బులు వారి యొక్క బ్యాంకు ఖాతాలలో జమ కావడం తో మండల ప్రజలు ప్రభుత్వం నకు కృత్ఞతలు తెలిజేస్తున్నారు.మరియు కొనుగోలు సాఫిగా సాగెందుకు కృసి చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గిరిప్రసాద్ రెడ్డి, మరియు పి ఏ సీ ఎస్ చైర్మన్ బింరెడ్డి నకు రైతులు ధన్యవాదములు తెలుపుతున్నారు.

## కోస్గి బస్టాండ్ లో బస్సుల సంఖ్యలను పెంచాలి




**నారాయణపేట ప్రతినిధి (మన వెలుగు) మే 05 :** నారాయణ పేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి బస్టాండ్ ప్రయాణికుల కు తగట్లు బస్సు ల సంఖ్య ను పెంచాలని నియోజకవర్గ, మరియు మండల ప్రజలు కోరుతున్నారు, నియోజకవర్గం లోని అన్ని మండలాలకు కోస్గి పట్టణ కేంద్రం రాకపోకలకు అనువుగా ఉండడం తో గండీడ్, దౌల్తాబాద్, మద్దూర్, గుండుమాల్, కొత్త పల్లి, దుద్యాల, మరియు పొరుగుననే కర్ణాటక ఉన్నందున కర్ణాటక ప్రజలు తమ వాణిజ్య అవసరాలకు కోస్గి పట్టణం ను ఆశ్రయిస్తున్నారు, కావున కోస్గి పట్టణంలోని బస్టాండ్ లో విపరీతమైన ప్రయాణికులు రద్దు ఏర్పడుతుంది,ఇది గమనించి జిల్లా అధికారులు బస్టాండ్ పై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని బస్సుల సంఖ్యను పెంచగలరని అదియును గాక పొరుగునున్న కర్ణాటక రాష్ట్రమైన గుడ్మత్కల్, యాదగిరి మరియు సేడెం వంటి పట్టణాలకు బస్సులు వేయగలరని స్థానికులు, మరియు నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## పాకిస్థాన్ పౌరులను భారతదేశం నుండి వెళ్లగొట్టండి

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 05 :** జమ్మూ కాశ్మీర్ పహాల్ గాం లో హిందువుల పైన జరిగిన ఉగ్రవా చర్య తరువాత దేశ అంతర్గత శాంతి భద్రతలో భాగంగా పాకిస్థాన్ పౌరులు భారతదేశంను విడిచి పోవాలి అనే కేంద్ర ప్రభుత్వ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా అమలు చేసి నిజామాబాద్ జిల్లాలో పాకిస్థాన్ పౌరసత్వం ఉన్న వ్యక్తులను వెళ్లగొట్టాలని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ధన్ పాల్, రాకేష్ రెడ్డిలు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పాకిస్తాన్ పౌరసత్వం, చెల్లుబాటు కానీ వీసాలతో నివసించే వారిని గుర్తించి వారిని బహిష్కరించాలని సీపీకి సూచించారు. గతంలో నిజామాబాదులో పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న వ్యక్తులు పట్టుపడ్డ సందర్భాన్ని గుర్తు చేస్తూ అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేసి వారిని గుర్తించాలన్నారు. నగర అంతర్గత శాంతి భద్రతలకు విఘతాం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షం పాలిత రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కఠినంగా అమలు చేయడం లేదని, దీని మూలాన ఉగ్రవాదాన్ని పెంచి పోషించినట్లే అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కఠినంగా అమలు చేసి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘతాం కలుగకుండా ఈ దేశ పౌరులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు,కార్పొరేటర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి బెసెంట్ థియోసాఫికల్ కాలేజ్ (BT)లో తొలగించిన ఇంటర్మీడియట్ క్లాసులను తిరిగి ప్రారంభించాలని కోరిన బహుజన్ యువసేన



మదనపల్లి,స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు బహుజన్ యువసేన బి వై ఎస్ ఆధ్వర్యంలో మదనపల్లి బీటీ కాలేజ్ నందు గతంలో తొలగించిన ఇంటర్మీడియట్ కోర్సులు ఎయిడెడ్ పీజీ కోర్సులను నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా మళ్లీ తొలగించిన కోర్సులను ప్రారంభించి BT కాలేజీని యూనివర్సిటీగా ప్రకటించాలని సబ్ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది, అనంతరం బహుజన్ యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ మదనపల్లి నందు చాలా సంవత్సరాలుగా ఎంతో చరిత్ర గల బెసెంట్ థియోసాఫికల్ కాలేజ్ (BT) కాలేజ్ లో ఈ జిల్లా లోనే మొట్టమొదటిసారిగా ఇంటర్మీడియట్ కోర్సులను అలాగే ఈ రాయలసీమలోనే మొట్టమొదటిసారిగా పీజీ కోర్సులను మొదలు పెట్టడం జరిగిందని, అలాంటి చరిత్ర కలిగిన కాలేజీలో అన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ కోర్సులను గతంలో ఉన్న ప్రైవేటు యాజమాన్యం ఇంటర్మీడియట్ కోర్సులను తొలగించడం జరిగిందని, వాటితో పాటు పీజీ ఎయిడెడ్ కోర్సులను కూడా తొలగించడం జరిగిందని, దీంతో ఎంతోమంది పేద విద్యార్థులు కార్పొరేట్ మరియు గవర్నమెంట్ కాలేజీల్లో ఫీజులు చెల్లించి చదువుకోలేక, BT కాలేజీ నందు చదువుకుందామంటే ఆ కాలేజీ నందు ఇంటర్మీడియట్ కోర్సులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, అలాగే ఉన్న కోర్సులకు చేరిన విద్యార్థులకు సరైన సర్టిఫైడ్ స్టాఫ్ లేక సరైన మెయింటెనెన్స్ లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కనీసం బాలికలకు గర్ల్స్ కాలేజ్ మరియు ఉమెన్స్ కాలేజీలు ఉన్నాయని, బాలురులకు ఒక గవర్నమెంట్ ఇంటర్ కాలేజ్ గాని, డిగ్రీ కాలేజ్ గాని లేదని పునీత్ అన్నారు, కావున వెంటనే గతంలో తొలగించిన కోర్సులను ప్రారంభించాలని, గత ప్రభుత్వం వారు 2022 లో బీటీ కాలేజ్ ను ప్రభుత్వ పరం చేస్తున్నట్టు ఒక జీవోను విడుదల చేశారని, జీవోను విడుదల చేసినప్పటికీ ఆ రోజు నుండి ఈరోజుటి వరకు గత ప్రభుత్వం గాని, ప్రస్తుత ప్రభుత్వం గాని కాలేజ్ ని హాండ్ ఓవర్ చేసుకోకుండా, ఇచ్చిన జీవో కేవలం గాలిలో దీపం లాగా ఉంచి ఆ జీవో పైన స్పష్టత ఇవ్వకుండా, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారే గాని కాలేజీలు మాత్రం ప్రభుత్వం వారు హ్యాండోవర్ చేసుకోవడం లేదని,అలాగే గతంలో ఇప్పటి ఎమ్మెల్యే షాజహాన్ భాష, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 6 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన BT కాలేజ్ మ్యూజియం నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయి, కోట్ల రూపాయలతో నిర్మించిన భవనం నిరుపయోగంగా మారడమే కాకుండా అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిపోయిందని కావున పై తెలిపిన సమస్యలపై అనేకసార్లు ఉన్నత అధికారులకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది, కానీ సమస్యపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు, కావున దయవుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా బీటీ కాలేజ్ నందు గతంలో తొలగించిన కోర్సులను తిరిగి ప్రారంభించి, మరీ ముఖ్యంగా ఇంటర్మీడియట్ కోర్సులను వెంటనే ప్రారంభించి అడ్మిషన్స్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పునీత్ కోరారు,అలాగే 2022 న విడుదల చేసిన జీవో ప్రకారం బీటీ కాలేజీ ను ప్రభుత్వం వారు హ్యాండోవర్ చేసుకొని యూనివర్సిటీగా ప్రకటించాలని పునీత్ కోరారు, వీటితోపాటు కోట్ల రూపాయలతో నిర్మించిన మ్యూజియం భవనాన్ని నిరుపయోగంగా మరియు ఆసాంఘిక కార్యకలాపాలు జరక్కుండా చర్యలు తీసుకొని, ఆ భవనం పనులను పూర్తి చేసి ఉపయోగపడేలాగా చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఎంతో చరిత్ర గల బీటీ కాలేజ్ కు పై తెలిపిన సమస్యలన్నీ పరిష్కరించి పూర్వ వైభవం తీసుకువచ్చేలాగా చర్యలు తీసుకోవాలని పునీత్ అన్నారు, ఈ కార్యక్రమంలో బహుజన యువజన నాయకులు జిలాని భాష, హరికృష్ణ, శశి కుమార్, వినయ్, బ్రహ్మ, గౌతమ్, బాలకృష్ణ, సతీష్, శశి కుమార్, దినేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసు అందజేసిన మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 05 :**
ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘాల (టీయూసిఐ, ఎఐటీయూసి, సిఐటియూ)జేఏసీ ఆధ్వర్యంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ జయ కుమార్ కి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాలు అమలు కోసం, కనీస పెన్షన్ 9 వేల అమలు కోసం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపుని చ్చాయన్నారు. ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులు, డ్రైవర్లు,సిబ్బంది పాల్గొంటారన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, ఉద్యోగ,ఆరోగ్య భద్రత కల్పించాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కే.భూపతి, కే.రాజేశ్వర్, డి.కిరణ్, ఎన్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఎటువంటి అవకతవకులు జరగటానికి ఈ ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో తావులేదు : కారంపూడి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కేశానుపల్లి కృష్ణబాబు



స్థానిక మీడియా మిత్రుల తోటి కేశానుపల్లి కృష్ణబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలంలో ఈ ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో అక్రమాలు జరిగినట్లు గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు మాట్లాడారు, ఆయన మాటలను మేము పూర్తిగా ఖండిస్తున్నాం. గురజాల నియోజకవర్గ పరిధిలో జరిగితే అక్కడ అధికారులుతో మాట్లాడాలని మేము సూచిస్తున్నాం. స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి పరిపాలనలో మండలంలోని అధికారులు శ్రద్ధగా నిజాయితీగా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేస్తున్నారని కృష్ణ బాబు అన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

**రూ 35000 కనీస వేతనం డిమాండ్ చేస్తూ ఏఐటియుసి జాతీయ పోరాటం ప్రారంభం**




ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం పల్నాడు జిల్లా నర్సరావుపేట లోని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ఉద్దేశించి ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ....2024 నవంబర్ 7, 8 తేదీల లో బెంగళూరులో కనీస వేతనాల సమస్యపై వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ ను ఏఐటియుసి నిర్వహించింది. నిత్యం పెరుగుతున్న ధరలు, నలుగురు సభ్యులు గల కుటుంబ అవసరాలు, కార్మికులకు గౌరవప్రద మైన జీవితం, తదితర విష అంశాలన్నిటినీ పరిగణన లోకి తీసుకుని, కనీస వేతనం 35000 రూ.లు ఉండాలని బెంగళూరులో జరిగిన వర్క్ షాప్ నిర్ణయించింది. 2025 ఫిబ్రవరి 12వ తేదీ గోవాలో జరిగిన ఏఐటియుసి వర్కింగ్ కమిటీ కనీస వేతనా ల సమస్యపై తీవ్రంగా చర్చిం చింది. సుదీర్ఘ చర్చల అనం తరం, బెంగళూరు వర్క్ షాప్ సిఫారసుచేసిన విధంగా, నెల కు రూ 35000 కనీస వేతన డిమాండ్ కు ఆమోదముద్ర వేసింది.2025 మే 5వ తేదీన " కనీస వేతనాలపై జాతీయ కోర్కెల దినం నిర్వహించాలని ఏఐటీయూసీ గోవా వర్కింగ్ కమిటీ పిలుపునిచ్చింది. మే 5వ తేదీ కారల్ మార్క్స్ జయంతి కూడా కావడంతో, ఏఐటీయూసీ యొక్క ఈ పిలుపుకు ప్రత్యేక ప్రాముఖ్య త ఏర్పడింది. మే 5వతేదీ జాతీయ కోర్కెల దినం ఉద్యమానికి కనీస వేత నాల పరిధిలోకి వచ్చే కార్మికులు ఉద్యోగులు అందరినీసమీ కరించా కాంట్రాక్టు, ఔట్సో ర్సింగ్ తదితర పద్ధతులపై పని చేస్తున్న కార్మికులందరినీ సమీకరించాలి. కనీస వేతనం రూ 35000 డిమాండ్ చేస్తే, త్వరలో ప్రక టించనున్న 8వ పి ఆర్ సి ద్వారా ఎంతో కొంత మెరుగు దల సాధించగలం.గతంలో కూడా ఎప్పుడూ అదే జరిగింది. డిమాండ్స్ లో రూ 35000 కనీస వేతనంతో పాటు, రాష్ట్రంలో కనీస వేతనాల బోర్డును తక్షణమే నియమించాలని, సంవత్సరాల తర బడి బకాయిపడి ఉన్న వేతనాలను తక్షణమే కార్మికులకు చెల్లించాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా, ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని, డిమాండ్స్ అమలు చేయాలని,కార్మిక శాఖ ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్టవంతం గావించి, ప్రతి నెలా క్రమం తప్పకుండా, నిర్ణీత తేదీనే, వేతనాల బట్వాడాకు భరోసా కల్పించాలి.వేతనాలకు సంబంధించి, మే 5వ తేదీన కనీస వేతనాల కిందకు వచ్చే కార్మికులను వేలాది మందిని సమీకరిద్దాం. ఎంతో కొంత మెరుగుదలను సాధిద్దాం. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్ ,సిహెచ్ సత్యనారాయణ రాజు, దాసరి వరహాలు, ప్రసన్న కుమార్, గిరి శివ, వెంకట్ రెడ్డి ,డేవిడ్, దీనమ్మ, అనిల్, రాజా, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు



**మెట్ పల్లి (మన వెలుగు) మే 05 :**
మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు సందర్శించారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ తప్ప తాలు పేరుతో కోతలు విధించి రైతులకు నష్టం చేసిందని రాష్ట్రంలో ఇప్పుడు అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంఎలాంటి కోతలు లేకుండా దాన్యం కొనుగోలు చేసి సకాలంలో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట మెట్టుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి కొమిరెడ్డి తిరుపతి గాజరాజిరెడ్డి డబ్బా రాజేష్ జీవన్ రెడ్డి సురేష్ జెట్టి లక్ష్మణ్ సురకంటి సంజీవరెడ్డి నూతల పెదరాశి రెడ్డి నూతల చిన్న రాజ రెడ్డి కాటిపల్లి లక్ష్మారెడ్డి నూతుల రవీందర్ సురుకంటి నారాయణ అల్లూరి అనిల్ సురుకంటి రాజకుమార్ నల్ల నవీన్ తదితరులు ఉన్నారు.

## ఎంపీ ని కలిసిన జనసేన నాయకులు మరియు పేరంటాలపల్లి గ్రామస్తులు



ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ ను పోలవరం ప్రాజెక్టు పర్యటనలో భాగంగా సోమవారం నాడు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో వేలేరుపాడు మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ మరియు పేరంటాలపల్లి కి చెందిన గ్రామస్తులు ఎంపీ ని కలవడం జరిగింది. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో వేలేరుపాడు మండలానికి చెందిన నిర్వాసితుల సమస్యలు మరియు వేసవి కాల దృష్ట్యా త్రాగినీటి సమస్యలను వేసవికాలంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. పేరంటాలపల్లి కి చెందిన గ్రామస్తులు దొర మామిడి గ్రామంలో వారికి ఇచ్చిన ఇంటి స్థలాలు సక్రమంగా లేవని వారికి జీలుగుమిల్లి మండలంలోని ఏదైనా గ్రామంలో పునరావాసాలు కల్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి తగు న్యాయం చేస్తామని తెలిపారు. ఐ టి డి పి ఓ రాముల నాయక్ ను వివరణ కోరగా గ్రామస్తుల అభిప్రాయాలు తీసుకొని కలెక్టర్ గారికి మరియు సంబంధిత అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలేరుపాడు జనసేన మండల ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి సుధాకర్, జనసేన సోషల్ మీడియా ఇంచార్జ్ కొవ్వాల క్రాంతికుమార్, మంచర్ల సమ్మయ్య, బిజెపి మాజీ మండల అధ్యక్షులు ములకలపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

## తేనెటీగల దాడికి గురైన ఉపాధి కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి ఉచిత వైద్యం అందించాలి



తేనెటీగల దాడికి గురైన ఉపాధి కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని, ఉచిత వైద్యం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు దాచారం పంచాయతీ నెమలిపేట గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశంలో 10 కుటుంబాలపై తేనెటీగలు దాడి చేయడం జరిగిందన్నారు. తేనెటీగ దాడిలో క్షతగాత్రులైన ఉపాధి కూలీలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండల నాయకులు వై నాగేంద్రరావు బృందం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడుతూ రెక్కాడితేనే డొక్కలు నిండే ఉపాధి కూలీలకు మరో కష్టం ఎదురైందన్నారు. కూలీలు ఉపాధి పని చేస్తుండగా తేనెటీగల దాడిలో సుమారు 10 కుటుంబాలు పైగా క్షతగాత్రులు అయ్యారని తెలిపారు. అత్యవసర వైద్య నిమిత్తం కుక్కునూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్న ఇది సరిపోదని అన్నారు. తీవ్ర గాయాలు పాలైన బాధితులను కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారికి ఉచితంగా వైద్యం ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. గాయాలైన కుటుంబాలకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గాయాలైన వారిలో కంటి పల్లి శిరీష, కుమారి,పట్ల దుర్గమ్మ, కారం రామారావు కారం భద్రమ్మ, సీత, కౌలూరి శిరీష తదితరులు ఉన్నారన్నారు. వీరికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

## మాచర్ల శాఖ గ్రంథాలయంలో డ్రాయింగ్స్ అండ్ గేమ్స్ నిర్వహణ



ది:05-05-2025 అనగా సోమవారం మాచర్ల శాఖ గ్రంథాలయం లో 6వ రోజు డ్రాయింగ్ అండ్ గేమ్స్ నిర్వహించటం జరిగింది. ఇందులో హైస్కూల్ విద్యార్థులు మరియు జడ్పీ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలందరూ కలిసి మంచి పెయింటింగ్ అండ్ డ్రాయింగ్ వేశారు. మ్యూజికల్ చైర్స్ అండ్ కలర్ కలర్ గేమ్స్ ఆడారు. గ్రంధాలయ అధికారి కె.ఫణిభూషణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు 11మంది ఉన్నారు.

## ఏపీలో మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు పెంపు

ఏపీలో పనిచేస్తున్న మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వివాహిత మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులను 120 రోజుల నుండి 180 రోజులకు (ఆరు నెలలకు) పెంచుతూ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. తాజాగా దీనిపై 5.5.2025 అనగా సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా ఇద్దరు పిల్లలకు మాత్రమే వర్తింపజేసే ఈ సెలవుల

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకండి

- **జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న**
- **జిల్లా ఎస్పీ నిర్వహించిన పీ జీ ఆర్ ఎస్ కార్యక్రమానికి 70, పిటీషన్లు**

జిల్లా ఎస్పీ వి.రత్న సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమానికి 70,పిటీషన్లు వచ్చాయి.జిల్లా నలమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు.పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని,వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు.కుటుంబ కలహాలు,రస్తా వివాదాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు,తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని,బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు.వికలాంగులు, వృద్ధులు,మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి,వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు డీఎస్పీలు విజయకుమార్,ఆదినారాయణ,లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## హరిహర వీరమల్లు షూటింగ్

# బిజీలో పవన్ కళ్యాణ్




'హరి హర వీరమల్లు'ను ముగించేందుకు కథానాయకుడు పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగారు. ఆయన –టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఇప్పటికే ముగింపు దశకు చేరుకోగా.. ఆఖరి షెడ్యూల్ కోసం పవన్ ఆదివారం సెట్లోకి అడుగు పెట్టారు. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సిద్ధం చేసిన సెట్లో దర్శకుడు జ్యోతికృష్ణ నేతృత్వంలో రెండు రోజుల పాటు– ఈ చిత్రీకరణ కొనసాగనుంది. దీనిలో భాగంగా పవన్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించి.. 6వ తేదీతో సినిమాకి గుమ్మడికాయ కొట్టనున్నారు. ఆ వెంటనే చిత్రబృందం కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనుంది. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో జరిగే ఆసక్తికర కథాంశంతో రూపొందుతున్న చిత్రమిది. పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1– స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్ (కఠ ఆగశసూశ) కథానాయికగా నటిస్తుండగా.. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఛాయాగ్రహణం: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వీఎస్. నిర్మాత: ఎ.దయాకర్ రావు, సమర్పణ: ఎ.ఎం.రత్నం.



# బాలీవుడ్‌కి మీనాక్షి?


'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఈ ఏడాది ప్రారంభంలో మంచి హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది అందాల తార మీనాక్షి చౌదరి . వరుస సినిమాలతో తెలుగు ప్రేక్షకులను మురిపిస్తోన్న ఈ భామ.. ఇప్పుడు బాలీవుడ్‌లో తన నటనను నిరూపించుకోవడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. 'స్త్రీ', 'మిమీ' లాంటి హిట్ చిత్రాలను నిర్మించిన దినేశ్ విజన్ రూపొందిస్తున్న ఓ ప్రాజెక్టులో మీనాక్షి ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. "దక్షిణాదిలో జోరు చూపిస్తున్న మీనాక్షి కోసం నిర్మాణ సంస్థ మడాక్ ఫిల్మ్స్ ప్రత్యేకంగా కథను సిద్ధం చేస్తుంది. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ సినిమాలో ఆమె పాత్ర శక్తిమంతంగా ఉండనుంది. మీనాక్షి స్క్రీన్ ప్రెజెన్స్, నటనా సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చిత్రబృందం తనకు సరిగ్గా సరిపోయే హీరోను వెతికే పనిలో పడింది. మరికొన్ని రోజుల్లో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించనున్నార"ని మీనాక్షి సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# నానితో నటించడానికి నో చెప్పిన రష్మిక





హీరోల కెరీర్ విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. దానికి బిగ్ ఎగ్జాంపుల్ హీరో నాని.. ముందు అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేసి 'అష్టాచమ్మా' సినిమాతో తెలుగు ఇండస్ట్రీ లో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. కానీ నాని హీరోగా ట్రై చేస్తున్నా సమయంలో చాలా అవమానాలు ఎదుర్కొన్నారట . నువ్వు ఇండస్ట్రీలోకి సెట్ కావు.. నీ ఫేస్ కి అంత సీన్ లేదు ..ఇలా రకరకాలుగా మాట్లాడారట. అంతేకాదు నాని ఇండస్ట్రీలో హీరోగా సెటిల్ అయ్యి, హిట్స్ కొట్టిన తర్వాత కూడా చాలామంది హీరోయిన్లు ఆయన తో నటించాడిని నిరాకరించారట. ఇక ఓ హీరోయిన్ అయితే నానికి ఏకంగా మూడు సార్లు రిజెక్ట్ చేసిందట.ఇంతకి ఆ హీరోయిన్ మరెవరో కాదు..రష్మిక మందన్నా. హా.. నేషనల్ క్రష్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రష్మిక నాని తో మూడుసార్లు సినిమా చేసే అవకాశం దక్కించుకుందట. కానీ మూడు సార్లు ఆమె ఆ సినిమా రిజెక్ట్ చేసిందట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ, సోషల్ మీడియాలో ఈ న్యూస్ బాగా వైరల్ అవుతోంది. ఇప్పుడు కనుక చూసుకుంటే నాని రష్మికకు మించిన స్థాయిలోనే క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. రీసెంట్‌గా 'హిట్ 3' మూవీతో నాని పేరు ఇండస్ట్రీలో మారుమ్రోగిపోతుంది. ఇది అందరికి సాధ్యం కాదు. కానీ నాని తన ట్యాలెంట్ తో సాదించుకున్నాడు. ఇప్పుడు నాని తో మూవీ అంటే ఏ హీరోయిన్ రిజక్ట్ చేసే ఛాన్స్ కూడా లేదు.



# బన్నీ-అట్లీ సినిమాపై పెరుగుతున్న అంచనాలు

పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు హీరోలు తీస్తున్న సినిమాలు చిత్రసీమను షేక్ చేస్తున్నాయి. హాలీవుడ్ లెవెల్ యాక్షన్ హంగులు ఉన్న భారీ సెట్టింగ్స్, ఇలా ఎన్నెన్నో సినిమాలు ఇండియన్ సినిమా దగ్గర నుంచి వస్తున్నాయి. ఇక అలా ఇండియన్ సినిమా నుంచి రీసెంట్‌గా ఇంటర్నేషనల్ లెవెల్లో అనౌన్స్ అయిన సినిమా ఏదైనా ఉంది అంటే.. అది ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ అని చెప్పవచ్చు. కాగా ఈ చిత్రం అనౌన్స్ చేసినపుడే అందులో విజువల్స్ చూసి హాలీవుడ్ లెవల్లో ప్లాన్ చేస్తున్నట్టు– అర్థం అవుతుంది. అయితే ఈ మూవీలో బన్ని మొత్తం మూడు పాత్రలు పోషించనున్నాని తెలుస్తోంది. ఇందుకోసం చాలా కసరత్తులు చేస్తున్నాడట. ఇక ఈ సినిమాతో విజువల్ ఎఫెక్ట్స్ పరంగా ఆడియెన్స్‌ని ఖచ్చితంగా మరో లోకం లోకి తీసుకెళ్ళడానికి బన్నీ ఇంకా అట్లీ– ఇద్దరు గట్టిగా ప్లాన్ చేస్తున్నారట. ఇదిలా ఉంటే ఈ రెంజ్ మూవీ కోసం యాక్టర్స్‌ని ఎంచుకోవడం ఒక్కింత కష్టం అనే చెప్పాలి. ఎందుకంటే ప్రతి ఒక్క పాత్ర చాలా ముఖ్యం. అందుకే ఇప్పటిక వరకు ఈ మూవీలో నటనటు–ల గురించి ఎలాంటి అప్ డేట్‌లు రావడంలేదు. కానీ తాజాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్లు– తెలుస్తోంది. ఈ పాత్రలో ఓ బాలీవుడ్ హీరోని తీసుకునే ఆలోచనలో మూవీ టీ–ం ఉన్నట్లు– సమాచారం. మరి ఆ హీరో ఎవరు అనేది చూడాలి. ప్రజంట్ టాలీవుడ్ బారీ చిత్రాల్లో ఒక్కరైనా బాలీవుడ్ యాక్టర్స్ కచ్చితంగా ఉంటున్నారు. మరి ఈ మూవీలో ఎవరు రాబోతున్నారు చూడాలి.



# రామయణ మూవీపై సిఎం ఫడ్ణవీస్ ప్రశంసలు

బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'రామాయణ' సినిమాపై మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రశంసలు కురిపించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత గొప్పది గా నిలిచే చిత్రమని కొనియాడారు. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి ఓ చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకుడు. బీటౌన్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా గ్లింప్స్‌ను వేవ్స్ సమ్మిట్‌లో ప్రదర్శించారు. ఈ సినిమా గురించి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడనవీస్ మాట్లాడుతూ.. 'భారత్‌లో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. మన కళ, నాటక రంగం, సంగీతం చాలా పురాతనమైనవి. వీటికి తాజాగా కొత్త టెక్నాలజీని జోడించాలని అనుకుంటున్నాం. రామాయణ విషయంలో ఇదే జరుగుతోంది. నేను ప్రధానితో కలిసి ఈ సినిమాకు సంబంధించిన సెట్స్‌ను సందర్శించాను. దాని క్వాలిటీ చూసి ఆశ్చర్యపోయాను. కొత్త తరానికి మనం కథలు చెప్పడానికి ఇదే సరైన మార్గం. మీరు తీస్తోన్న సినిమా ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉంటుందని నేను నమ్ముతున్నానని అన్నారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్నారు. సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. హనుమంతుడిగా సన్నీ దేవోల్, కెకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. రెండు పార్టులుగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో పార్ట్ విడుదల కానుంది.

# సర్కార్ సెంచరీ.. వంద కోట్ల క్లబ్‌లోకి 'హిట్ 3'..




నాని హీరోగా శైలేశ్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'హిట్ 3'. మే 1న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో రికార్డులు సృష్టిస్తోన్న 'హిట్ 3' ఇప్పుడు మరో మైలురాయిని చేరుకుంది. అతి తక్కువ సమయంలోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ 'సర్కార్ సెంచరీ..' అంటూ కొత్త పోస్టర్ విడుదల చేసింది.తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.43 కోట్లు వసూలుచేసిన ఈ సినిమా నాలుగు రోజుల్లో రూ.101 కోట్లను తన ఖాతాలో వేసుకుంది . దీంతో నాని అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. అటు ఓవర్సీస్‌లోనూ 2 మిలియన్ డాలర్లు వసూలు చేసినట్లు నిర్మాణసంస్థ తెలిపింది. 'హిట్' ఫ్రాంఛైజీలో భాగంగా వచ్చిన చిత్రమే 'హిట్: ది థర్డ్ కేస్'. నాని అర్జున్ సర్కార్ పాత్రలో మరో యాంగిల్ చూపించారు. దీంతో ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తున్నారు.కథేంటంటే.. అర్జున్ సర్కార్ (నాని) ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీర్‌లోని హోమిసైడ్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (హిట్)లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో క్రూరమైన ఓ హత్య కేసు వెలుగులోకి వస్తుంది. అది ఎవరు చేశారో పరిశోధిస్తుండగా అచ్చం అదేతరహాలో దేశవ్యాప్తంగా 13 హత్యలు జరిగిన సంగతి వెలుగులోకి వస్తుంది. దీనివెనక ఓ పెద్ద నెట్‌వర్క్ ఉందని అర్జున్ తెలుసుకుంటాడు. దాన్ని ఛేదించేందుకు బిహార్, గుజరాత్ తదితర ప్రాంతాలకు వెళ్తాడు. ఆ కేసు కొలిక్కి వచ్చేలోపు అర్జున్ విశాఖకి బదిలీ అవుతాడు. అక్కడికి వచ్చాక కూడా ఈ కేస్‌ని ఛేదించేందుకు ఏం చేశాడు? వరుసగా జరుగుతున్న ఈ హత్యల వెనక దాగిన చీకటి కోణాలేమిటి? వాటిని చేయిస్తున్నది ఎవరు? ఆయనకీ, మృదుల (శ్రీనిధి)కీ మధ్య ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.